# గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** ప్రజల పక్షాన అసమానతలు, అనవగారిన వర్గాల అభివృద్ధి కోసం నిత్యం పోరాడిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కొనియాడారు. భూపాలపల్లి కలెక్టరేట్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వర్ధంతి కార్యక్రమం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గండ్ర సత్యనారాయణ రావు హాజరై పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఇందిరా, గౌడ సంఘ నాయకులు శ్రీపతి గౌడ్, అధికారులు, సంబంధిత ఉద్యోగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 03 ఏప్రిల్, 2026 | పేజీలు : 08


# ప్రభుత్వ ఉద్యోగాన్ని బాధ్యతగా నిర్వర్తించాలి

## కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



**ప్రజాపక్షం/హనుమకొండ:** గ్రూప్1 కేడర్ కు ఎంపికై వివిధ జిల్లాల్లో అధికారులుగా నియమితులైన వారు ప్రభుత్వ ఉద్యోగాన్ని ఎంతో బాధ్యతగా నిర్వర్తించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన 64మంది గ్రూప్1 అధికారులతో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సమావేశమయ్యారు.రాష్ట్రంలో గ్రూప్ వన్ ఎగ్జామ్స్ లో సెలెక్ట్ అయ్యి క్షేత్రస్థాయి పర్యటనకు వచ్చిన 64 మంది గ్రూప్1 కేడర్ ఆఫీసర్లు ఆత్మకూరు, దామెర మండలాల్లో స్వయం సహాయక సంఘాలు, గ్రామ సంఘాల, మండల సమైక్య సమావేశాలను పరిశీలించారు. క్షేత్ర పర్యటన అనంతరం హనుమకొండ కలెక్టరేట్ కు రాగా జిల్లా కలెక్టర్ వారితో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ గ్రూప్ వన్ ఉద్యోగాలను యంగ్ ఏజ్ లోనే సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. తక్కువ ఏజ్ లోనే ఉద్యోగం సాధించిన వారికి ఎంతో సర్వీస్ ఉంటుందన్నారు. ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఎంతో కష్టపడి చదివి గ్రూప్ వన్ కేడర్ ఉద్యోగాన్ని సాధించారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాన్ని బాధ్యతగా తీసుకొని ప్రజలకు సేవ చేయాలని తెలియజేయడం జరిగింది. ఉద్యోగాన్ని బాధ్యతగా తీసుకొని ఆ ఉద్యోగానికి న్యాయం చేయాలన్నారు. ఉద్యోగంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. డి ఆర్ డి ఓ మేన శ్రీను, సెర్ఫ్ డైరెక్టర్ నవీన్, అడిషనల్ డి ఆర్ డి ఓ వెంకటేశ్వర్లు, ఎం సి హెచ్ ఆర్ డి ఫీల్డ్ విజిట్ ఆఫీసర్ శ్రీనివాస్, డిపిఎంలు దయాకర్, అనిత, ఏపిఎం రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసమస్యలు తెలుసుకునేందుకే

# గ్రామసభలు ఏర్పాటు: ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** గ్రామసమస్యలు తెలుసుకునేందుకే గ్రామసభలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరనలో భాగంగా జఫర్‌గడ్ మండలంలోని అన్ని గ్రామ పంచాయితీ కార్యాలయాలలో నిర్వహించారు. ఉప్పుగల్ గ్రామం, స్టేషన్‌ఘనపూర్‌లో ఏర్పాటుచేసిన గ్రామసభలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో ప్రతి గ్రామంలో గ్రామ సభ ఏర్పాటుచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును ప్రజలకు వివరించి గ్రామ సమస్యలను తెలుసుకుని భవిష్యత్ కార్యచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పుగల్, పాముకూర్ గ్రామాల సర్పంచ్‌లు సాంబరాజు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, తహశిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో, అధికారులు, గ్రామస్థులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో ప్రజల భాగస్వామ్యం పెంచాలి

## ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్

**ప్రజాపక్షం/గూడూరు:** ప్రజా సంక్షేమం లక్ష్యంగా రూపొందించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణను గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ అన్నారు. గూడూరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన గ్రామసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలునాయక్ అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పౌరుడికి న్యాయం జరిగేలా ప్రజాప్రభుత్వాన్ని బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 99 రోజుల ప్రగతి ప్రణాళికను రూపొందించారని తెలిపారు. గ్రామస్తుల అవసరాలు సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు ఈకార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు.ఈసందర్భంగా రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు గ్యాస్ సిలిండర్ సన్న బియ్యం ఉచిత బస్సు గృహజ్యోతి వంటి పథకాలు అమలుపై సమీక్ష నిర్వహించి అబ్దిదారుల అభిప్రాయాలను సేకరించారు. కొత్తగా ప్రవేశపెట్టిన ఇందరమ్మ కుటుంబ జీవితం బీమా పథకం వంటి కార్యక్రమాలపై కూడా చర్చించారు. గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని సూచిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రజలు గ్రామసభలను సద్వినియోగం చేసుకోని తమ సమస్యలను నేరుగా తెలియజేయాలని పిలుపునిచ్చారు.గూడూరు మండలంలోని 41 గ్రామ పంచాయతీలో ప్రజాపాలనా కార్యక్రమం ఘనంగా జరిగింది ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి తహాశిల్దార్ నాగభవని ఎంపీడీవో సత్యనారాయణ కార్యదర్శి బంది అశోక్ అధికారులు అబ్దుల్ మాలిక్ ప్రవీణ్ ప్రజాప్రతినిధులు వార్డు సభ్యులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దళిత హక్కుల పోరాట మహా సభలను జయప్రదం చేయండి

ప్రజాపక్షం/వేలేరు : దళిత హక్కుల పోరాట రెం డవ మహాసభల వాల్ పోస్టర్‌ను బుధవారం వేలేరు మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌర స్తాలో హనుమకొండ జిల్లా డిహెచ్‌పిఎస్ సహా యకార్యదర్శి మేకల శంకర్ ఆధ్వర్యంలో విడు దల చేశారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅథిధిగా వరంగల్ జిల్లా దళిత హక్కుల పోరాట సమితి కార్యదర్శి రాజారపు రత్నం హాజరై మాట్లా డుతూ ఈనెల ఏప్రిల్ 17,18 తేదీలలో వరంగ ల్‌లో జరిగే డిహెచ్‌పిఎస్ మహాసభలకు మండ లంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయా లని కోరారు,ఈకార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ నాయకులు రొంటాల దేవ,మేకల శంర్,రాజా రపు దేవయ్య,రాజారపు శ్రీను,సోంపెల్లి రమేష్,దార రాజు,సిపిఐ మండలకార్యదర్శి గడ్డమీది శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎస్‌పి



ప్రజాపక్షం/ములుగు : డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులతో గురు వారం ములుగు జిల్లా ఎస్‌పి కార్యాలయంలో జిల్లా ఎస్‌పి సుధీర్ రామ్‌నాథ్ కేకన్ ఐపిఎస్‌ని బాదం ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిసి అంబేద్కర్ జయంతి వే డుకలకు ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎస్‌పి అంబేద్కర్ జయంతి సంబంధిత పోస్టర్లు అంద జేసి పోస్టర్ ఆవిష్కరణ చేశారు. కమిటీ తరపున ఎస్‌పి ఏప్రిల్ 14, 2026 సాయంత్రం 4గంట లకు ఏటూరునాగారం వై జంక్షన్‌లో నిర్వహిం చనున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయ ంతి ఉత్సవాలకు ముఖ్య అతిధిగా హాజరయ్యేం దుకు ఆహ్వానం ఇచ్చారు. ఎస్‌పి కమిటీ సభ్యు లతో స్నేహపూర్వకంగా మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు జిల్లాలో ఘనంగా నిర్వహించడానికి అన్ని విధాలా సహ కారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఉత్స వాలలో భాగంగా వాలీబాల్ టోర్నమెంట్, సాంస్కృతిక కార్యక్రమాలు, బహుమతుల పంపిణీ, ప్రసంగాలు తదితర వేడుకలు ఏర్పాటు చేయనున్నారు. ఏప్రిల్ 14, 15, 16 తేదీల్లో వివిధ కార్యక్రమాలు జరుగుతాయని కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో అంబే ద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు చిలు వేరు అన్నమయ్య, కార్యదర్శి వేంపల్లి శంకర్, కోశాధికారి పరికి వేణుగోపాల్, పాల్గొన్నారు.

## లింగాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ

ప్రజాపక్షం/తాడ్వాయి : మండలంలోని లింగాల గ్రామ పంచాయతీలో సర్పంచ్ మొగ్గిల రవీందర్, కార్యదర్శి మోడెం రాజేష్‌ల ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కొత్త పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, కొత్త రేషన్‌కార్డుల కల్పించాలని 90 మంది లబ్ధిదా రులు దరఖాస్తులు అందజేశారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు.

## ఒగ్గోనిపల్లిలో గృహప్రవేశానికి ఎమ్మెల్యే రేవూరి



ప్రజాపక్షం/ఆత్మకూరు : ఆత్మకూరు మండలం ఒగ్గోని పల్లి గ్రామంలో గృహప్రవే శానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరైనారు. గురువారం రోజున ఒగ్గొని పల్లె గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదా రులు మద్దూరు కవిత ఐలయ్య, ఉత్తరేణి రమ కుమారస్వామి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులుగా పొంది ఇంటి నిర్మాణం చేసుకున్నారు. అట్టి గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరైనారు. ల బ్ధిదారులతో కలిసిమెలిసి గృహప్రవేశం చేసి వారితో ఆ నందాన్ని పంచుకున్నారు. ఇకముందు ప్రజలకు అన్ని వి ధాల ప్రభుత్వ సహాయం అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎలాంటి ఆపదలు వచ్చిన మా కాంగ్రెస్ కార్యకర్తల, నాయకుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ తహసిల్దార్ జగన్మోహన్ రె డ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రమేష్, చొల్లపల్లి మాజీ సర్పంచ్ కంచ రవికుమార్, కాంగ్రెస్ నాయకులు పరికరాల వాసు అల్వాల రవి ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్ పింగిలి రాజిరెడ్డి, వార్డ్ మెంబర్లు మద్దూరు శైలజ నరేష్, గొండ రాజు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారమన్న సర్వాయి పాపన్న

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : పీడి తులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపిం చిన సామాన్యుడు సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా పా పన్న గౌడ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, డి ఆర్ ఓ సత్యపా ల్ రెడ్డితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స ర్వాయి పాపన్న భూ స్వామ్య వ్యవస్థపై తి రుగుబాటు చేసి తె లంగాణ గడ్డపై దళిత బహుజన మైనార్టీలతో కలిసి ప్ర జారా జ్యాన్ని నిర్మించారన్నారు. ఆధిపత్యాన్ని ఎదిరించి బహు జన రాజ్య స్థాపన చేసిన సర్వాయి పాపన్న అందరికీ ఆదర్శనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిబి సిడిఒ, గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## డిహెచ్‌పిఎస్ మహాసభల పోస్టర్ విడుదల



ప్రజాపక్షం/హసన్‌పర్తి : దళిత హక్కుల పోరాట సమితి తెలం గాణ రాష్ట్ర రెండవ మహాసభలు వరంగల్ లో ఏప్రిల్ 17 ,18 తేదీలలో అబ్బాస్ ఫంక్షన్ హాల్ పోచమ్మ మైదానం వరంగల్ లో జరిగే డిహెచ్ పిఎస్ పోస్టర్లను హసన్ పర్తి మండలంలో దళిత హక్కుల పోరాట సమితి డిహెచ్ పిఎస్ హసన్ పర్తి మండల ఉపాధ్యక్షులు బొడిగె కమలా కర్ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా డిహెచ్ పిఎస్ అధ్య క్షులు రాజారపు రత్నం మాట్లాడుతూ దళితుల అభ్యు న్నతికై కృషి చేస్తామని, ఈ దళిత హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర మహాసభలకు హనుమకొండ జిల్లాలోని అన్ని గ్రామాల నుండి దళితులు అధిక సంఖ్యలో హాజరై ఈ మహాసభలను విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రొంటాల దేవా, రాజారపు శ్రీనివాస్,శ్రీని వాస్, మేకల పవన్,అఖిల్ అశోక్, సమ్మయ్య,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నడికూడ గ్రామాల్లో గ్రామ సభలు



నడికూడ/ప్రజాపక్షం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచ రణ ప్రణాళికలో భాగంగా హనుమకొండ జిల్లా నడికూడ మండల పరిధిలోని గ్రామాలలో గ్రామ సర్పంచ్‌ల ఆధ్వ ర్యంలో రాష్ట్ర ప్రభు త్వం చేపట్టిన 99వ రోజుల కార్యచరణ ప్రణాళిక గ్రామ సభ కార్యక్రమం నిర్వహించారు.సర్పంచ్‌లు, స్పెషల్ ఆఫీసర్లు మాట్లాడుతూ గ్రామం లోని ప్రజల సమస్యలను నేరుగా వినడం,వాటికి తక్షణ పరిష్కారాలు కనుగొనడం జరుగు తుందని తెలిపారు. ప్రజలు మాట్లాడుతూ తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్యం, ఆరోగ్య సేవలు వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ,గ్రామ ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగించాలని కోరారు.అధికా రుల సమక్షంలో ప్రజల అభిప్రాయాలు సేకరించి,అవస రమైన పనులను అమలు చేయాలని నిర్ణయించారు. మహాలక్ష్మి, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,ఆరోగ్యశ్రీ,రేషన్ కార్డులు సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, మహిళా సాధికారత వంటి పథకాలు అర్హులకు చేరేలా చూస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరు పథకాలకు సంబంధించిన పత్రాలు, ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్ కి సంబంధించిన పత్రాలు స్వీకరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు విభాగల డిపార్ట్మెంట్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారమే లక్ష్యం



ప్రజాపక్షం/కమలాపూర్: ప్రజాపాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా కమలాపూర్ మండలంలోని శంభునిపల్లి గ్రామ సర్పంచ్ గువ్వాడి లక్ష్మి బాబురావు, పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వ హించడం జరిగింది. ఇప్పటి వరకు చేపట్టిన పనులు, ఆదాయ వ్యయాల గురించి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న పథకాల గురించి అవగాహన చేసి ఎలాంటి సమస్య అయినా తమ దృష్టికి తీసుకువస్తే సత్వరమే అట్టి సమస్యను పరిష్కరిస్తామని తెలి పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాహిత్ రెడ్డి, స్పెషల్ అధికారి కార్తీక్, ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, అంగన్‌వాడీ టీచర్లు, హెల్త్ సూపర్‌వైజర్, ఏఎ న్‌ఎం, ఆశ వర్కర్లు, వివోఏలు, లైన్‌మెన్‌లు, వివిధ శాఖల అధికా రులు పాల్గొన్నారు.

## దళిత హక్కుల పోరాట సమితి రెండవ మహాసభల పోస్టర్ విడుదల

ధర్మసాగర్/ప్రజాపక్షం: హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రములో గురువారం దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర రెండవ మహాసభల పోస్టర్‌లను జిల్లా అధ్యక్షులు రాజారపు రత్నం జిల్లా నా యకులు రోంటాల దేవా విడుదల చేశారు ఈసందర్భంగా వారు మా ట్లాడుతూ.ఈనెల 17.18 తెదీలలో వరంటల్ అబ్బాస్ ఫంక్షన్‌హాల్ పోచమ్మ మైదానం వద్ద సభ నిర్వహించటం జరుగుతుందని రాష్ట్ర వ్యా ప్తంగా దళితుల హక్కుల కోసం చర్చ జరుగుతుందని విజేవంతం చే యాలని పిలుపు నిచ్చారు.ఈకార్యక్రమములో శం కర్.దేవాయ్య, వెంకన్న, చిలుక బాబు, ప్రవీన్, శ్రీను, విజయ్ పాల్గొన్నారు

గంగాపూర్‌లో మద్యపాన నిషేధం

## మద్యం విక్రయిస్తే రూ.50వేల జరిమానా

ప్రజాపక్షం/బచ్చన్నపేట : మండలంలోని గంగాపురం గ్రామంలో ఈ నెల 10 నుంచి మద్యపాన నిషేధం అమలు చేస్తున్నట్లు గంగా పురం సర్పంచ్ జిల్లెల భాస్కర్‌రెడ్డి ప్రకటించారు. గురువారం గ్రామ పంచాయితీ కార్యాలయం ఎదుట ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99లో సందర్భంగా నిర్వహించిన గ్రామసభలో మెజార్టీ ప్రజల ఆమోదం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామసభ తీర్మాణం కాదని, గ్రామంలో మద్యం విక్రయించిన వారికి పంచాయితీ ఆధ్వర్యంలో రూ.50వేల జరిమానా విధించడం జరుగుతుందని, రెడ్ హ్యాండెడ్‌గా ఎవరైనా మద్యం విక్రయించడాన్ని పట్టిస్తే రూ.5వేల నజరానా అందిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుమారస్వామి, వార్డు సభ్యులు అనసూయ, రాధిక, రవళిక, మమత, కవిత, భారతమ్మ, తిరుపతిరెడ్డి, పంచాయితీ కార్యదర్శి రమేష్ రెడ్డి, పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి

ప్రజాపక్షం/దేవరుప్పుల : మండలంలోని కోలుకొండ గ్రామంలో చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న 316 వర్ధంతి వేడుకలు గ్రామంలో గౌడ కులస్థులు ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పండ్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు రామ్మూర్తి, పెద్దలు ప్రవీణ్, ముత్తయ్య, కృష్ణ మూర్తి, శ్రీనివాస్, సంతోష్ కుమార్, అబ్బ సాయిలు, అనిల్, నాగ రాజు, గౌడ యూత్ నాయకులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని భూపాలపల్లిలో ధర్నా, వంటావార్పు

ప్రజాపక్షం/భూపాలపల్లి : విద్యుత్ సంస్థలో పనిచేసే ఆర్టిజన్, పీస్ రేట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ విద్యుత్ ఆర్టి జన్ ఎంప్లాయిస్ జెఏసీ ఛైర్మన్ నాగుల తిరుపతి ఆధ్వర్యంలో ధర్నా చేశారు. భూపాలపల్లిలోని ఎస్ఈ కార్యాలయం ముందు ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో వంట వార్పు నిర్వహించారు. సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సంస్థలో పనిచేసే కార్మికులందరినీ కన్వర్షన్ చేయా లని అన్నారు. అలాగే కార్మికులందరికీ న్యాయం చేయాలన్నారు.

## అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందించాలి

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాల ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం గ్రామపంచాయతీలో గురువారం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై లబ్ధిదారులకు, ప్రజలకు వివరించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు అర్హులైన పేదలకు అందించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ మోహన్ రెడ్డి అధికారులను కోరారు. ఈ గ్రామసభలో ఉపసర్పంచ్ సుధీర్ కుమార్ వార్డు సభ్యులు రహీమా బేగం, విజయ లక్ష్మి, కవిత, లక్ష్మీ, రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం రమాదేవి, ఎఎన్ఎంరాజమణి, లైన్ ఇన్స్పెక్టర్ సదానందం, ఎఈఓ రాంబాబు అంగన్వాడి టీచర్లు జ్యోతి, రాణి, రమ, జ్యోతి, బ్యాంక్ సిఎస్‌పి నాగరాజు, స్థానిక ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో మంత్రి సీతక్క

**ప్రజాపక్షం/మంగపేట :** ప్రజా పాలనలో ప్రగతి రథసారథి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ములుగు జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. మంత్రి సీతక్క సారథ్యంలో ప్రతి గ్రామంలో ప్రతి పల్లెలో అభివృద్ధి వెలుగులు సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నాయని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలలో ఇప్పటివరకు తమ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధి అందించిన పథకాల వివరాలను తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రణాళికాబద్ధంగా ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తమ గ్రామాభివృద్ధికి ఇతోదికంగా కృషిచేసిన మంత్రి సీతక్కకు ప్రజల తరపున సాంబశివరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎట్టి రాంబాబు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు స్థానిక కాంగ్రెస్ నాయకులు ధూళిపాల బాలకృష్ణ, కటుకూరి శేషయ్య, లక్కీ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు షేక్ మోయునుద్దీన్, పెస మొబలైజర్ డబ్బులు ముత్యాలరావు, మాజీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ జిల్లా మెంబర్ రాజమల్ల సుకుమార్ స్థానిక గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

**ప్రజాపక్షం /జనగామ:** జనగామ జిల్లాలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. జనగామ పట్టణంలోని ఉమామహేశ్వర దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు చేస తమలపాకుల మాలను ధరింపజేసి ప్రత్యేకంగా అలంకరించారు. పూలతో అర్చనలు చేశారు. పండ్లు, కొబ్బరికాయలు, నైవేద్య సమర్పించారు. సంజయ్‌నగర్ చామన్, గుండ్లగడ్డ, గిర్నిగడ్డ ప్రాంతాల్లోనూ హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వయించారు. హనుమాన్ భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజాలు చేశారు. జనగామ పట్టణంలో సాయంత్రం హనుమాన్ యాత్ర నిర్వయించారు.

## న్యాయవాద రక్షణ చట్టం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**ప్రజాపక్షం/వరంగల్ లీగల్ :** న్యాయవాదుల రక్షణ, సంక్షేమం బిల్లు తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ఆమోదించినందుకు వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదుల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్, హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కోర్టు ఆవరణ నుండి అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ నిర్వహించి హనుమకొండ జిల్లా కోర్టు హాలులో ఏర్పాటు చేసిన సదస్సులో రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు ముద్దసాని సహోదర్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు పులి సత్యనారాయణ, వలస సుధీర్ లు మాట్లాడారు. న్యాయవాదుల భద్రత కోసం ఎన్నో సంవత్సరాలుగా కొనసాగిన పోరాటానికి ఈ చట్టం ఒక గొప్ప విజయంగా నిలిచిందని, న్యాయవాదుల గౌరవం, రక్షణకు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరు బార్ అసోసియేషన్ల ఉపాధ్యక్షులు మైదం జయపాల్, చిర్ర రమేష్, ప్రధాన కార్యదర్శులు దండ పంతుల రమాకాంత్, కొత్త రవి, హనుమకొండ జిల్లా మహిళా జాయింట్ సెక్రటరీ ఆర్ నాగేంద్ర, న్యాయవాదులు అంబరీషరావు, చిల్లా రాజేంద్ర ప్రసాద్, చికిలం ఉపేందర్, కె నిర్మలా జ్యోతి, పద్మావతి గౌడ్, లడె రమేష్, తోట రాజ్ కుమార్, వేముల రమేష్, విలాసాగరం సురేందర్, సాయిని నరేందర్, డాక్టర్ జిలుకర శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గిరిజన విజ్ఞాన పీఠం అభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/వరంగల్‌టౌన్ :** జానపద, గిరిజన సాహిత్యం పరిశోధనలను సజీవంగా ఉంచుతున్న జానపద గిరిజన విజ్ఞాన పీఠం అభివృద్ధికి కృషి చేస్తామని జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. గురువారం వరంగల్ హంటర్ రోడ్డు లో ఉన్న జానపద గిరిజన విజ్ఞాన పీఠాన్ని శివాజీ సందర్శించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న ఆధ్వర్యంలో అధ్యాపకులు, సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పీఠాధిపతి వెంకన్న గత మూడు దశాబ్దాలుగా జానపద గిరిజన విజ్ఞాన పీఠం చేస్తున్న పరిశోధనలను, విద్యాత్మక కార్యక్రమాలను వివరించారు. అనేక సంవత్సరాలుగా సేకరించిన వీడియో, ఆడియో □డియో భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా డిజిటలైజేషన్ చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. అదేవిధంగా జానపద మ్యూజియంలో ఉన్న అరుదైన వస్తువులను కాపాడుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సుమారు నాలుగు ఎకరాల్లో ఉన్న గిరిజన పీఠంలో పర్యాటకుల కోసం ఓపెన్ ఎయిర్ థియేటర్, శిల్పకళా వేదిక లాంటి సదుపాయాలు కల్పించాలని కోరారు. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక లో భాగంగా గిరిజన విజ్ఞాన పీఠం అభివృద్ధికి పర్యాటక శాఖ తరపున కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టూరిజం సిబ్బంది డా. వంశీ,పీఠం జూనియర్ అసిస్టెంట్ అమీర్ అలీ ఖాన్,అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ బాసని సురేష్, డాక్టర్ చురేపల్లి రవికుమార్, అబ్బు గోపాల్ రెడ్డి, వీడియో గ్రాఫర్ డాక్టర్ గంప సతీష్ ,జూనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మి, బుక్ బేండర్ సునంద, సిబ్బంది ఆంజనేయులు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న త్యాగస్ఫూర్తి యువతకు ఆదర్శం



**ప్రజాపక్షం /జనగామ :** సర్దార్ సర్వాయి పాపన్న త్యాగస్ఫూర్తి యువతకు ఆదర్శమని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి నిర్వయించారు. పాపన్న చిత్ర పటానికి కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక సమానత్వం, న్యాయం కోసం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. పాపన్న గౌడ్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టాలని సూచించారు. పాపన్న గౌడ్ సేవల్ని స్మరించుకోవడం వలేన విలువలు పెరుగుతాయన్నారు. అనంతరం అధికారులు, సిబ్బంది పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎన్ఎల్ నరసింహారావు, ఏబిసిడిఓ రవీందర్, డివిభీఓ వెంకటరెడ్డి, దిశ కమిటీ సభ్యులు బక్క శ్రీనివాస్, బిసి కుర్మ సంఘం జనరల్ సెక్రటరీ జాయ మల్లేశం, వైద్యులు బిక్షపతి, బిసి జేఏసి నాయకులు పాల్గొన్నారు.

## పాలన అంటే పేపర్ల మీద కాదు చేతల్లో చూపెట్టడం



**ప్రజాపక్షం/గణపురం:** గురువారం గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలో జరుగుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ చైర్మెన్ అయిత ప్రకాశ్ రెడ్డి, ప్రజాపాలన అబ్జర్వర్ హుస్సేన్ బాబా తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతర రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రత్యేక అధికారులు చదివి వినిపించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారుల వివరాలను గ్రామ సభలో చదివి వినిపించారు.ఈ గ్రామసభలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ పాలన అంటే పేపర్ల మీద కాదని చేతల్లో చూపించాలని ప్రభుత్వం ఏర్పడిన 28 నెలల కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరించడం, ప్రజలకు కావలసిన అవసరాలు తెలుసుకోవడం కోసం 99 రోజుల ప్రణాళిక కార్యాచరణను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేపట్టడం జరిగిందని తెలిపారు.ప్రజాపాలన కార్యక్రంలో ప్రభుత్వం కొన్ని వెసులుబాట్లు కల్పించిందని ప్రజలు వాటిని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, మండల ప్రత్యేక అధికారులుతో పాటు వివిధ శాఖల అధికారులు గణపురం తాసిల్దార్, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో స్టేషన్‌ఘనపూర్ మొదటి స్థానంలో నిలవాలి

**ప్రజాపక్షం/జనగామ :** మంజూరైన ప్రతి ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి స్టేషన్‌ఘనపూర్‌ను నియోజకవర్గంలో మొదటి స్థానంలో నిలపాలని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గానికి సంబంధించి మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై మండలాల వారీగా గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. మే 31 డెడ్ లైన్‌గా పెట్టుకుని మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో గృహ నిర్మాణ పీడీ మాతృనాయక్, ఆయా మండలాల ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణలో ఘనంగా గ్రాడ్యుయేషన్‌డే వేడుకలు

**ప్రజాపక్షం/జనగామ టౌన్ :** జనగామ పట్టణంలోని నారాయణ హైస్కూల్ ఈ చాంప్స్ విభాగంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ప్రిన్సిపల్ ఫర్హానా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జోన్ డీజీఎం రిజ్వానా ఇమ్రాన్, కిడ్స్ ఆర్ అండ్ డి హెడ్ స్వాతి లక్ష్మి హాజరవడం జరిగింది. ప్రాథమిక విద్య నుండి ఉన్నత పాఠశాల నిర్దిష్ట లక్ష్యం వైపు అడుగు పెట్టే సందర్భంగా పట్టభద్రులో వేడుకలను జరుపుకోవడం ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్లు సాయి కృష్ణ, శిరీష, శ్యామల, వీపీలు శ్రీలేఖ, రేణుక, అకాడమిక్ డీన్ విక్రమ్, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాపాలన గ్రామసభలు

**ప్రజాపక్షం/కొడకండ్ల:** తెలంగాణలో ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందరికీ చేరాలనే గొప్ప ఆశయంతో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలను నిర్వహిస్తుందని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన గ్రామసభలో పాల్గొన్నారు. . ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ లక్ష్మి నరసింహస్వామి, ఎంపీడీవో నాగశేషాద్రి సూరి, కార్యదర్శి ఆంజనేయులు, ఉప సర్పంచ్ ఎండీ షన్ను, ఏఎంసీ డైరక్టర్లు నాగరాజు, వెంకన్న, రమేష్, వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

## గ్రామాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని పలువురు సూచించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఘనపూర్ ఆర్డీవో వెంకన్న, తహశీల్దార్ సరస్వతి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు, పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న ఆశయ సాధనలో పయనించాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనలో పయనించాలని సీఐ నరేష్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నరేష్ కుమార్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ లు మాట్లాడుతూ, బహుజనుల ఆత్మగౌరవం కోసం, పీడిత పక్షాల కోసం జీవితాంతం పోరాడిన మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని, ఆయన గొప్పతనాన్ని భావితరాలకు అందించాలని అన్నారు. ముత్యాల రాజబాబు గౌడ్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, గైని ఎల్లా గౌడ్, డ్. ప్రకాష్ గౌడ్, చుక్క బాలరాజు గౌడ్, కోల తిరుపతి గౌడ్, కోల శ్రీనివాస్ గౌడ్, గద్దం శేఖర్ గౌడ్, వివిధ కుల సంఘాల నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

**ప్రజాపక్షం/జనగామ:** జనగామ జిల్లాలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. జనగామ పట్టణంలోని ఉమా మహేశ్వర దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి తమలపాకుల మాలను ధరింపజేసి ప్రత్యేకంగా అలంకరించారు. పూలతో అర్చనల చేశారు. పండ్లు, కొబ్బరికాయలు, నైవేద్య సమర్పించారు. సంజయ్‌నగర్ చౌరస్తా, గుండ్లగడ్డ, గిర్నిగడ్డ ప్రాంతాల్లోనూ హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వయించారు. హనుమాన్ భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో పూజాలు చేశారు. జనగామ పట్టణంలో సాయంత్రం హనుమాన్ యాత్ర నిర్వయించారు.

## గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కొమ్మూరి

**ప్రజాపక్షం/జనగామ:** మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ ఇంఛార్జీ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గురువారం రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లను మర్యాదపూర్వకంగా కలిశారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లను కలిసి శాలువాతో సత్కరించారు. రాష్ట్రంలో పలు అంశాలతో పాటు జనగామ నియోజకవర్గ అభివృద్ధి, పలు సమస్యలపై గవర్నర్‌కు వివరించారు. మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ప్రజా సమస్యలు, ప్రాంతీయ అంశాలపై చర్చించినట్లు తెలిపారు.

## నడికూడ ప్రీమియర్ లీగ్ ప్రారంభం

**ప్రజాపక్షం/నడికూడ:** నడికూడ మండలం కౌకొండలో పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను పోచంపల్లి ఫౌండేషన్ ఆర్గనైజర్ చందా కుమారస్వామి ప్రారంభించి మాట్లాడుతూ పోచంపల్లి ఫౌండేషన్ పలువురికి ఆదర్శంగా నిలిచిందని క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తుందని ఫస్ట్ ప్రైజ్ 30,000 సెకండ్ ప్రైజ్ 20,000 ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మేడిపల్లి శోభన్ కుమార్, కౌకొండ గ్రామ సర్పంచ్ ఓదెల శ్రీలత భాస్కర్ లీగ్ నిర్వహకులు శనిగరపు సుహిదర్ చంద్ర, రామంచ రాజేందర్, మండల నాయకులు నల్లేల లింగమూర్తి, తిప్పర్తి సాంబశివారెడ్డి, పాలకుర్తి సదానందం, బిఆర్ఎస్ నాయకులు గ్రామ మాజీ ఎంపీటీసీ మేకల సతీష్, రఘుపతి, పురేళ్ళ భాస్కర్, ఉప సర్పంచ్ మల్లికార్జున్, కౌకొండ ఉప సర్పంచ్ రాజు, భాషబోయిన ఐలయ్య, రఫీ, తిప్పర్తి ప్రశాంత్ రెడ్డి, గుడికందుల శివ, నరేష్ తదితర గ్రామల మండల, యూత్ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**ప్రజాపక్షం/నర్సింహులపేట:** క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని సర్పంచ్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కౌసల్యాదేవిపల్లి గ్రామంలో రెండవ వార్డు సభ్యులు ఏర్పుల కళ్యాణిహరీష్ అందించిన క్రీడా పరికరాలను యువకులకు అందించారు.గ్రామాల్లో క్రీడా పోటీలు మానసిక ఒత్తిడిలను తగ్గించి ఆరోగ్యకరమైనా సమాజ నిర్మాణానికి చురుకైన జీవనశైలికి తోడ్పడుతుందని తెలిపారు.కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఎడ్ల పెద్దశ్రీనివాస్ రెడ్డి,ఏర్పుల రాజు,బత్తిని శ్రీను,దుబాషి వెంకన్న,అక్కినపల్లి వెంకన్న పాల్గొన్నారు.

## పెద్దనాగారం రైతు వేదికలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/నర్సింహులపేట:** ఆఫీసర్లు నిజాయితీగా పని చెయ్యాలని కమీషన్లకు కక్కుర్తి పడితే చూస్తు ఊరుకోబోమని తగిన చర్యలు తీసుకుంటామని ఆఫీసర్ల తీరుపై ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ మండిపడ్డారు.గురువారం మండలంలో 99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ కార్యక్రమాలో భాగంగా మండలంలోని పెద్దనాగారం రైతువేదికలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.. నిజమైన నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ పథకాలను అందించాలని ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించి భాధ్యతగా పనిచేయాలని చెప్పారు.పెన్షన్ల విషయంలో ప్రభుత్వం పారదర్శకత పాటిస్తుందని అర్హులైనా ప్రతిఒక్కరికి పెన్షన్ వస్తుందని తెలియాజేశారు.ప్రస్తుతం ప్రభుత్వం అప్పుల్లో ఉందని అప్పులు చేసి పథకాలు ఇవ్వకుండా అప్పులు తీరుస్తు పథకాలను అమలు చేయ్యలని ప్రభుత్వం చూస్తుందన్నారు.సమాధానాలు చెప్పే ఓపిక ఆఫీసర్లకు ఉండాలని ఓపికతో ఆఫీసులకు వచ్చే ప్రజల సమస్యల పరిష్కరానికి కృషి చేయాలని చెప్పారు.గ్రామ సభలలో ప్రజలు పాల్గొని సమస్యలపై ఆఫీసర్లను నిలదీయలన్నారు.ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలోకి తీసుకెళ్లేందుకు లీడర్లు,అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని మండిపడ్డారు.ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామ పంచాయితీల్లో సర్పంచులు,స్పెషల్ ఆఫీసర్ల అధ్యక్షతన 99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దారు రమేష్ బాబు, ఎంపీడీవో రాధిక, డిప్యూటీ తహసీల్దారు సుధాకర్, ఎంపీవో కిన్నెర యాకయ్య, ఏవో వినయ్‌కుమార్,పశు వైద్యాధికారి సట్ల సౌమ్యచందర్, సర్పంచులు, పెదమాముల యాకయ్య, పుప్పాల రవీందర్, ఎల్ల శ్రీనివాస్ రెడ్డి, మందుల రఘు, గుగులోతు లచ్చు, రెడ్డి,శివప్రసాద్,శ్రీకాంత్,వెంకటేశ్వర్లు,సుధాకర్ పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం



**ప్రజాపక్షం/తొర్రూరు:** అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వంలోని సీఎం రేవంత్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్ అన్నారు. గురువారం ప్రజాపాలన పట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని 16 వార్డుల్లో వార్డు సభలను నిర్వహించారు. వార్డు సభ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ వి.శ్యాంసుందర్ ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముందు తెలంగాణ రాష్ట్ర గేయాన్ని ఆలపించారు. సీఎం రేవంత్‌రెడ్డి సందేశం చదివి ప్రతీ ఒక్కరికి వివరించారు. తెలంగాణ రాష్ట్ర మ్యానిఫెస్టో చైర్మన్, తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. ప్రజల వద్ద నుండి వివిధ రాష్ట్ర పథకాలకు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి సహకారంతో తొర్రూరు మున్సిపాలిటిని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులైనవారందరికి చేరే విధంగా కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా మున్సిపాలిటిని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, వార్డు కౌన్సిలర్లు, వార్డు స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్‌పీలు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై గ్రామసభలో అవగాహన కార్యక్రమం



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలలో భాగంగా మహాదేవపూర్ మండలంలోని మద్దులపల్లి గ్రామపంచాయతి కార్యాలయ అవరణలో గురువారం స్థానిక సర్పంచ్ ఎల్పుల సరిత అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం వడ్లకు బోనస్, చేయూత పెన్షన్లు, గృహ జ్యోతి పథకం (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్), కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాల వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, వార్డు సభ్యులు దేవిక, శ్రావణి, మన్నక్క, తేజస్విని, పంచాయతి కార్యదర్శి స్వాతి, పాఠశాల ఉపాధ్యాయులు సదయ్య, జీపీఓ రఘు, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, ఆశావర్కర్ స్వరూప, అంగన్వాడి టీచర్ శ్రీకళ, వివో ఏ మొండయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మూడవ వార్డులో మౌలిక సదుపాయలు కల్పించాలి



**ప్రజాపక్షం/మరిపెడ:** మరిపెడ మున్సిపాలిటి 3వ వార్డులో కనీస సౌకర్యలయిన డ్రైనేజీ వ్యవస్థ,సిసి రోడ్లు సరిగ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నరని,ప్రజ ప్రతినిదులు,అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషిద్ డిమాండ్ చేశారు.గురువారం మహబుబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటి ఆడిటోరియంలో నిర్వహించిన వార్డు సమవేశంలో వైస్ చైర్మన్ కాలం సునిత రవిందర్ రెడ్డి,వార్డు కౌన్సిలర్ రాములు ను కలిసి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్బంగా ఆయన మట్లదుతూ,3వ వార్డు ప్రజలు మౌలిక సదుపాయలు లేక చాల కాలంగా ఇబ్బందులు పడుతున్నరని,ముఖ్యంగా డ్రైనేజీలు సరిగ లేక మురుగు నీరు వీదుల్లో నిలిచి దుర్వాసనతో ఇబ్బాందులు పడుతున్నరని,దోమలు పెరిగి డెంగ్యు,మలేరియా వంటి వ్యాదులు వ్యాప్తి చెందె ఆవాకశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అనేక కాల నిలలో సిసి రోడ్లు సరిగ లేక ప్రజలు రాక పోకలకు ఇబ్బాందులు పడుతున్నారని,వర్షకాలంలో పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని,అంబులెన్సు అవసర మైతె సమయనికి రాక ఇబ్బాంది పడుతున్నరని అన్నారు. వీధి దీపాలు లేక రాత్రివేళ చీకటిలో ప్రజలు బయటకు రాలేని పరిస్థితి ఉందని, చిన్న పిల్లలు, వృద్దులు, మహిళలు భద్రత సమస్యలు ఎదుర్కోనే పరిస్థితి ఉందని అన్నారు. మర్కెట్ అవరణ చెత్తతో నిండి కంపు కొడుతోందని, పిచ్చి మెక్కలు పెరిగి అధ్వన్నంగా ఉందని అన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు జాగృతి సుధకర్ రెడ్డి, రమేష్, వెంకన్న, సత్యం, కోటిరెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

**ప్రజాపక్షం/తాడ్వాయి:** మండలంలోని బీరెల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ జాజ విజయచంద్రం ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ నిర్వహించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం బీరెల్లి గ్రామ పంచాయతీలో జరిగిన గ్రామసభలో దరఖాస్తులు స్వీకరించారు. ఇళ్లపై వేలాడే విద్యుత్ తీగల స్థానంలో కొత్త విద్యుత్ వైర్లు ఏర్పాటు చేయాలని, 5వ వార్డు నుండి లక్ష్మీ దేవర గుడి దగ్గరికి విద్యుత్ స్తంభాలు ఏరాపటు చేయాలని, ఎక్కువ సామర్థ్యం ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని, అలాగే కొత్త ఫించన్లు కోసం దరఖాస్తులు చేశారు. ఆశన్నగూడెంలో వాటర్ ట్యాంక్‌పై నూతన సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యలను పరిష్కరిస్తామని నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ జిపిఓ, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు న్యాయ సేవలు అందించాలి

**ప్రజాపక్షం/తొర్రూరు:** ప్రజలకు న్యాయవాదులు న్యాయ సేవలను అందించాలని దళితరత్న అవార్డు గ్రహీత, బేడ బుడగ జంగాల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ తూర్పాటి పొందు అన్నారు. గురువారం నూతనంగా ఎన్నికైన బార్ అధ్యక్షులు వీరదాసు వెంకటరత్నం, ఉపాధ్యక్షుడు డి.నాగేశ్వర్, ప్రధాన కార్యదర్శి టి.సైదులు, సంయుక్త కార్యదర్శి పల్లవి, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీ ఎం.ఎల్లేశ్, కోశాధికారి కృపావతి, సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా తూర్పాటి పొందు మాట్లాడుతూ న్యాయవాదులు వివిధ కేసుల్లో ప్రజలకు అన్ని విధాలుగా న్యాయం జరిగేందుకు కృషి చేయాలని కోరారు.

## నేతన్నల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/కమలాపూర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించామని, నేతన్నల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని చేనేత శాఖ జిల్లా సహాయ సంచాలకులు ఎం. విజయలక్ష్మి అన్నారు. కమలాపూర్ చేనేత సహకార సంఘంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో చేనేత కార్మికులను ఉద్దేశించి ప్రభుత్వం అందించిన రుణమాఫీ, పొదుపు పథకం, నేతన్న భద్రత, వేతన ప్రోత్సాహకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ దామోదర్, రాజమౌళి, సంఘ సభ్యులు, నేత కార్మికులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పెంచికల పేట గ్రామ సభ

**ప్రజాపక్షం/ఆత్మకూరు:** ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు అనే కార్యక్రమం గురువారం గ్రామ పంచాయతీ పెంచికల పేట ఆవరణలో ప్రశాంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మందపల్లి మరియా అధ్యక్షతన జరిగినది. తెలంగాణ గీతం ఆలాపన తర్వాత సభ ప్రారంభమైనది..ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మరియా మాట్లాడుతూ అందరూ సహకరించాలని గ్రామ అభివృద్ధికి మనందరం కలిసి ముందుకు పోదామని కోరారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారిగా ఉపాధి హామీ కన్సల్టింగ్ ఇంజనీర్ జి రాము హాజరైనారు. సభలో ప్రభుత్వ అధికారి రాము మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అదేవిధంగా ఇకముందు ఎలాంటి కార్యక్రమాన్ని చేపట్టిన వార్డ్ మెంబర్ల సలహా మేరకు తీర్మానం చేసి పనులను అమలు చేస్తానని అన్నారు.. మహిళలకు చీరల పంపిణీలో తమ సంఘాలు ఎంతో శ్రమ కోర్చి చీరల పంపిణీ కార్యక్రమాలు చేశామన్నారు.

## సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలి

**ప్రజాపక్షం/తొర్రూరు :** సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలని పీడీజీ లయన్ డాక్టర్ రాజేందర్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సూర్నం రామనర్సయ్యలు అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం డాక్టర్ కె.రాజేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులు మండలంలోని సోమారం గ్రామ పంచాయతీకి బాడీ ఫ్రీజర్ బాక్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ పేద కుటుంబాలకు లయన్స్ క్లబ్ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ప్రతీ ఒక్కరూ సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు లక్ష్మి నర్సింహారావు, టి.వెంకటరెడ్డి, తమ్మెర విశ్వేశ్వర్‌రావు, లయన్స్ క్లబ్ సెక్రటరీ ముదుపు రవీందర్‌రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పారాక్వాట్ గడ్డిమందు విక్రయించొద్దు



**ప్రజాపక్షం / గజ్వేల్:**పారక్వాట్ గడ్డి మందును ప్రభుత్వం నిషేధించినందున దుకాణాల్లో విక్రయాలు నిలిపివేయాలని గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ స్పష్టం చేశారు. గురువారం డివిజన్ పరిధిలోని ఫర్టిలైజర్ దుకాణాలను వ్యవసాయాధికారి నాగరాజుతో కలిసి ఆయన ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా బాబు నాయక్ మాట్లాడుతూ పారాక్వాట్ గడ్డి మందు విక్రయాలను 60 రోజుల పాటు నిలిపివేయగా, తదుపరి ఆదేశాలు వచ్చే వరకు అమ్మకాలు జరపొద్దని తెలిపారు. పారాక్వాట్ గడ్డి మందు వినియోగంతో వాతావరణ కాలుంష్య పెరుగుతుందని, మనుషుల ఆరోంగ్య దెబ్బతిని కేన్సర్ వ్యాధి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఈ గడ్డి మందును రైతులు పంట పొలాల్లో పీచికారి చేసినచో దిగుబడి అహరపు దాన్యాలు కలుషితమై వ్యాధులు సంక్రమించే అవకాశాలు అధికంగా ఉండగా, పశువులకు ఆనారోగ్యకరమైన వ్యాధులు సంక్రమించి తద్వారా మానవాలికి అరోగ్య సమస్యలు వస్తాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు ఆ గడ్డి మందు కోనుగోలు చేయకూడదని తెలిపారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా డీలర్లు రైతులకు అంటగడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. నిఘా కొనసాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ నాగరాజు, ఎఈఓ నర్సింలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే గ్రామసభ



**ప్రజాపక్షం/శివ్వంపేట :** ప్రజల సమస్యలను పరిష్కరించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సభలు ఏర్పాటు చేసిందని పిల్లుట్ల గ్రామ సర్పంచ్ బుర్ర మురళీగౌడ్ అన్నారు. గ్రామ సర్పంచ్ బుర్ర మురళీగౌడ్, మండల స్పెషల్ ఆఫీసర్ షఫి ఆధ్వర్యంలో 99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం గ్రామసభ నిర్వహించగా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సర్పంచ్ వివరించారు. గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నగేష్, ఉపసర్పంచ్ గొల్ల స్వామి, సీఏ బుర్ర విజయలక్ష్మి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పద్మాదేవేందర్ రెడ్డి

**ప్రజాపక్షం/పాపన్నపేట:**ఏడుపాయల ఆలయ మాజీ డైరెక్టర్ ఉప్పరి వెంకటేశం కూతురు వివాహానికి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. గురువారం మండల కేంద్రమైన పాపన్నపేట లోని మంజీరా గార్డెన్ లో వెంకటేశం కూతురు నందిని, సతీష్ సాగర్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట మెదక్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు జగన్, మాజీ సర్పంచులు గురుమూర్తి గౌడ్, లింగారెడ్డి, శ్రీనాథ్ రావు, నాయకులు సుంకరి కృష్ణ, దుర్గయ్య, అనిల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరసింహులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానంతో భార్యను హత్య చేసిన భర్త

**పజాపక్షం/ పటాన్‌చెరు :** పటాన్‌చెరు మండల పరిధిలోని బండ్లగూడ నేతాజీ నగర్ కాలనీలో దారుణ ఘటన చోటుచేసుకుంది అనుమానం పెను భూతంగా మారి మహిళ ప్రాణాలను బలిగొన్న ఘటన స్థానికంగా కలకలం రేపింది. పటాన్‌చెరు మండలం బండ్లగూడలో నివసిస్తున్న హారతి దేవి (32) తన భర్త మాన్ సింగ్ తో కలిసి ఉంటోంది అయితే వీరిద్దరి మధ్య గత కొంతకాలంగా తరుచూ గొడవలు జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. బార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న మాన్ సింగ్ కొన్ని రోజులుగా అవకాశం కోసం ఎదురుచూస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో గురువారం అదును చూసుకొని రుమాలుతో బార్య గొంతు బిగించి హత్య చేసినట్లు సమాచారం , బార్యకు వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతోనే ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా బావిస్తున్నారు. సంఘటన అనంతరం నిందితుడు స్వయంగా పోలీసుల ఎదుట లొంగిపోయాడు. హత్యకు ఉపయోగించిన వస్తువులను పోలీసులు స్వాదీనం చేసుకుని నిందితుడిని ఆదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యప్తు చేపట్టారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది .

## సోషల్ మీడియా వినియోగంపై విద్యార్థినులు జాగ్రత్త



**ప్రజాపక్షం/ సిద్దిపేట :**నేటి డిజిటల్ యుగంలో సోషల్ మీడియా వినియోగంపై విద్యార్థినీలు జాగ్రత్తగా ఉండాలి సిద్దిపేట పోలీస్ కమిషనర్ రశ్మీ పేరుమాల్ అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం పెద్దకోడూరు పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవంలో ముఖ్య అతిధిగా హాజరైనారు.ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ తెలియని వ్యక్తులతో స్నేహం చేయటం. వ్యక్తిగత పోటోల సమాచారాన్ని, పంచుకోవటం, ప్రమాదకరమని హెచ్చరించారు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండ ఉండాలని సూచించారు. ఏదైన ఆపద,అత్యవసర పరిస్థితి ఎదురైనప్పుడు భయం వీ డి వెంటనే డయల్ 100 నెంబర్ సేవలను వినియోగించుకోవాలన్నారు. అలాగే ప్రతి అమ్మాయి తనను తాను రక్షించుకునేందుకు ఆత్మరక్షణ విద్యలో ప్రావీణ్యం సంపాధించాలన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆలక్ష్యాన్ని చేరుకునే వరకు కఠినంగా శ్రమించాలన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో ఏదైన సాధించవచ్చునని వారిలో స్ఫూర్తిని నింపారు. నిరుద్యోగ యువతకు అండగానిలిచేందుకు సిద్దిపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగ మిత్ర భారీ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈమేళాలో 100 పైగ ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు. సుమారు 1400 ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కెరీర్ గైడ్‌లైన్స్ చట్టాలపై అవగాహనహ వ్యక్తి గత భద్రతపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ స్నేహలత, రూరల్ సిఐ శ్రీను, ఎస్ఐ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/మనోహరాబాద్:**మనోహరాబాద్ మండలం లోని కూచరం గ్రామంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి పాల్గొని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం ఆలయ నిర్వహకులు జక్కిడి ఇంద్రసేనారెడ్డి, మాజీ సర్పంచ్ నాయిని లక్ష్మీ నర్సింలు గౌడ్, వేద పండితులు వేణుగోపాలచార్యులు ప్రతాప్ రెడ్డి ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శివంపేట మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, తూప్రాన్ మాజీ ఎంపీపీ గుమ్మడి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రఘుపతి, ప్రభాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, జయరాం, నాయిని ఉదయ్ రంజన్ గౌడ్, వీరేష్ గౌడ్, రమేష్, ప్రశాంత్ గౌడ్, గ్రామస్తులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల వారీగా ఇళ్ల గణన అధికారులతో సమీక్ష సమావేశం




**ప్రజాపక్షం/కొండాపూర్ :** కొండాపూర్ మండల పరిధిలోని గ్రామాల వారీగా ఉన్న ఇళ్ల సంఖ్యపై సమగ్ర సమాచారం సేకరణకు మండల తహసీల్దార్ అశోక్ ఆద్వర్యంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఈఓ మండల పరిషత్ సర్కిల్ అదికారి పీల్డ్ టైనర్ లు పాల్గొన్నారు. సమావేశంలో ప్రతి గ్రామంలో ఉన్న ఇళ్ల వివరాలు ,గ్రామాల వారీగా సరిగ్గా డేటా నమోదు చేయాలని తహసీల్దార్ అధికారులకు సూచించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగ గణన సిద్ధం చేయాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో పీల్డ్ ట్రైనర్‌లు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి సంబందిత వివరాలను సమయానికి అందించాలని సూచించారు. ఈ సందర్బంగా ఎంఈఓ ,మండల పరిషత్ సర్కిల్ అధికారి తమ పరిధిలోని గ్రామాల పరిస్థితులను వివరించి అవసరమైన సూచనలు ఇచ్చారు. మండలంలో గృహాల వివరాలను పూర్తిస్థాయిలో సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## 02 నామ మాత్రంగా గ్రామసభలు

**ప్రజాపక్షం/ సిద్దిపేట అర్బన్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం సిద్దిపేట అర్బన్ మండలంలోని గ్రామాలలో గ్రామసభలు నామమాత్రంగానే నిర్వహించారు. గ్రామసభలకు మండల స్థాయి అధికారులను గ్రామానికి ఒకరిని చొప్పున నోడల్ అధికారులుగా నియమించారు. గ్రామసభలకు హాజరైనా అధికారులు నామమాత్రంగా గ్రామసభలను నిర్వహించి చేతులు దులుపుకున్నారు. కొన్ని గ్రామాలలో యువకులు,ప్రజలు,ప్రభుత్వ పథకాలకు అర్హులైనవారు అధికారులను నిలదీసి,గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చినారు. గ్రామసభలలో ఆయా గ్రామాలకు చెందిన గ్రామసర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లు,వార్డుమెంబర్లు,గ్రామ పెద్దలు,యువకులు,ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## విద్యుదా ఘాతానికి గురై మరణిం- చిన వారికి పరిహారం పెంపు

**ప్రజాపక్షం/పాపన్నపేట:**విద్యుత్ ఘాతానికి గురై మరణించిన వారికి ప్రస్తుతం అందజేస్తున్నత ఐదు లక్షల రూపాయల పరిహారాన్ని 8 లక్షల రూపాయలు పెంచడంతో రాష్ట్ర విద్యుత్ నియంత్రణ సలహా మండలి సభ్యులు పట్లోళ్ల శశిధర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎక్సెగ్ షియా పెంచిన పిఆర్‌సి చైర్మన్ కు కృతజ్ఞతలు చేశారు. ఈ అంశాన్ని అనేకసార్లు పిఆర్సి సమావేశంలో చైర్మన్ దృష్టికి సభ్యులు తీసుకువెళ్లడం జరిగిందన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి విద్యుత్ అధికారులు దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యుత్ ఘాతానికి గురైన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం ఇప్పించేలా చూడాలన్నారు. పెంచిన పరిహారం ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి వర్తిస్తుందన్నారు.

## గొల్లపల్లి లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

**ప్రజాపక్షం/కొండాపూర్ :**కొండాపూర్ మండలం లోని గొల్లపల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్దంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గడీల శ్రీనివాస్ గౌడ్ సంఘం నాయకులు పెద్దలు ,యువకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గడీల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బహుజన రాజ్యాధికార పోరాట యోదుడు ,నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఆయన ఆశయలకు అనుగుణంగా ఆయన సూర్తితో అందరం ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామం గౌడ్ సంఘం అద్యక్షులు అనంతయ్య ,ఉపాద్యాక్షులు రామకృష్ణ గౌడ్, తోపాటు బాలాగౌడ్, దుర్గాగౌడ్, శ్రీనివాస్ గౌడ్ ,ప్రభులింగం గౌడ్, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికపై గ్రామ సభ



**ప్రజాపక్షం/మనోహరాబాద్:**మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామంలో ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు. మనోహరాబాద్ తహసిల్దార్ ఆంజనేయులు, సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజు గౌడ్, ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ ల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామంలో నెలకొన్న సమస్యలు, చేపట్టిన అభివృద్ధి పనులపై చర్చించారు. గ్రామ సభలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యచరణ పై,అలాగే ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తి లను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, పాలకవర్గ సభ్యులు, ఏ రాజ్ కుమార్, రెవెన్యూ, గ్రామపంచాయతీ సిబ్బంది, డ్వాక్రా గ్రూప్ మహిళలు, అంగన్వాడీ టీచర్లు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి సెలవులు.. అప్రమత్తతే రక్షణ

**ప్రజాపక్షం/నెక్కొండ :** తెలంగాణ ప్రభుత్వం 2026 సంవత్సరానికి గాను వేసవి సెలవుల షెడ్యూల్‌ను ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలకు ఏప్రిల్ 24 నుండి జూన్ 11 వరకు సెలవులు ఇవ్వగా, తిరిగి జూన్ 12న పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని నెక్కొండ ఎస్ఐ మహేందర్ సూచించారు. సెలవుల సమయంలో పిల్లలు ఎక్కువగా బయట ఆడుకునే అవకాశముండడంతో గ్రామాల్లోని కుంటలు, చెరువులు, బావుల వద్దకు వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, సర్పంచ్‌లు, జిపిఎలు, తల్లిదండ్రులు పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని కోరారు. పి వేసవి సెలవులను పి ల్లలు సురక్షితంగా ఆనందంగా గడపాలని, వి షాద ఘటనలకు తావివ్వకుండా ముందస్తు జా గ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరమని ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు.

## గూడూరులో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ 316వ వర్ధంతి



**ప్రజాపక్షం/గూడూరు :** గూడూరు మండలంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వ వర్ధంతి సందర్బంగా కౌండిన్య గోపా పోదుపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్బంగా వివిధ బహుజన కులాలకు చెందిన నాయకలు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గోని మహావీరుని సేవలను స్మరించుకున్నారు. పాపన్న గౌడ్ చిత్రపటానికి కౌండీన్య సంఘం నాయకలు ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన స్వాతంత్ర పోరాటంలో చేసిన సేవలు బహుజన సమాజ అభ్యున్నతికి చేసిన కృషిని నాయకలు ప్రసంగాల్లో ప్రస్తావించారు. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు, ఈకార్యక్రమంలో సంఘం నాయకలు వెంటేశ్వర్లుగౌడ్, సుధాకర్ గౌడ్, ముక్తేశ్వర్ గౌడ్, వెంటేశ్వర్లు గౌడ్, ప్రమీణ్ గౌడ్, శ్రీనువాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## గూడూరులో పారాక్వాట్ నిషేధంపై కఠిన చర్యలు

**ప్రజాపక్షం/గూడూరు :** పారాక్వాట్ మందు అమ్మిన వారిపై కఠన చర్యలు తీసుకుంటాబని వ్యవసాయశాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్ అన్నారు. గూడూరు మండలం కేంద్రంలోని రైతు బుధవారం రైతు వేదికలో ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ డీలర్ల సమావేశం జరిగింది, ఈసందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధిక విషతత్వం కలిగిన పారాక్వాట్ గడ్డిమందు వినియోగం పై తెలంగాణ ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. ఈమేరుకు మార్చి 31 2026 నుండి పారక్వాట్‌పై పూర్తిస్థాయిలో నిషేధం అమల్లోకీ వచ్చినట్లు గూడూరు మండల డీలర్లతో సమావేశంలో ఆయన తెలిపారు. గూడూరు మండలం కేంద్రంలోని ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ తనిఖీ చేశారు. అమ్మిన వారిపై చర్యలు తీసుకోని దుకాణాల లైసెన్సును రద్దు చేస్తామని వారు డీలర్లకు తెలిపారు.

# ప్రజల సహకారమే గ్రామాభివృద్ధికి బలమైన పునాది

### సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ భావోద్వేగ పిలుపు



**ప్రజాపక్షం/నెక్కొండ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జరిగిన గ్రామసభలు అందులో భాగం గా వరంగల్ జిల్లాను నెక్కొండ మండలంలోని 39 గ్రా మ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి ప్రజా స మస్యలు తెలుసుకొని ప్రజలకు కావాల్సిన అవసరాలు తీర్చుటకు వారి నుండి రాతపూర్వకంగా దరఖాస్తులు కూడా స్వీకరించారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభ ప్రజల ఉత్సాహంతో సందడి నెలకొంది. గ్రామాభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలు, ప్రజల సహకారంతో సాధ్యమవుతున్న అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ హృదయాన్ని తాకేలా మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకం వెనుక ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఆత్మీయత ఉంది. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న గృహనిర్మాణం, పింఛన్లు, రేషన్ పం పిణీ, రైతు సంక్షేమ కార్యక్రమాలు ప్రస్తావిస్తూ, ప్రతి అ ర్హుడికి లబ్ధి చేరేలా పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఇది కేవలం ప్రభుత్వ పని కాదని, ఇది మన గ్రామం, మన బాధ్యత అంటూ ప్రజలను చైతన్య పరిచారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్యుత్ సదుపాయాల మెరుగుదలపై చేపట్టిన పనులను వివరించిన సర్పంచ్, ఇంకా మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు చెప్పిన ప్రతి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కరించడానికి కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశా ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ అనురాధ, తహసీల్దారు వేముల రాజ్‌కుమార్, ఎలక్ట్రిసిటీ ఏఈ చిరంజీవి, గ్రామ పంచాయతీ కార్యదర్శి దయ్యాల సదానందం, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, ఉప సర్పంచ్ సింగం శ్రావణి, ప్రశాంత్‌పాలకవర్గ సభ్యులు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని గ్రామాభివృద్ధికి తమ వంతు సంపూర్ణ సహకారం అందిస్తామని ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.

# రాంకీ విల్లా ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** రాంకీ విల్లా ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షులుగా విష్ణు కాబ్రా, ఉపాధ్యక్షులుగా కనుకుంట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బేతి అశోక్, హనుమంతరావులు ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం విల్లా ప్రాంగణంలోని దేవాలయంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు తమ బాధ్యతలను స్వీకరించారు. ప్రధాన కార్యదర్శి బేతి అశోక్ బాబు మాట్లాడుతూ విల్లా వాసుల సమస్యల పరిష్కారం, సాధారణ వసతుల మెరుగుదల , పారదర్శక వ్యవస్థ, సౌహార్ద వాతావరణం కోసం కృషి చేస్తామని వెల్లడించారు. రాంకీ విల్లా ఓనర్స్ అసోసియేషన్ రాజ్యాంగం, నిబంధనలు, విధి విధానాలను పాటిస్తామని, సంఘ అభివృద్ధి, శ్రేయస్సు, సాఫల్యం కోసం పారదర్శకతతో, నిజాయితీతో పని చేస్తామని, సభ్యుల హక్కులు, అభిరుచులను గౌరవిస్తూ, అందరి అభిప్రాయాలను సమానంగా పరిగణిస్తామన్నారు. మాకు అప్పగించిన బాధ్యతలను శ్రద్ధగా సమర్థవతంగా నిర్వర్తిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంపత్‌రావు, పెంచలయ్య, అజయ్, రఘువీర్, పూర్ణచందర్, సదానందం, శ్రీనివాస్, సోమ వేణు, బేతిరాజు, విల్లా వాసులు, పెద్దలు పాల్గొని కమిటీ సభ్యులను ఆశీర్వదించారు. ఎన్నికైన కార్యవర్గానికి సహకరించిన విల్లా యజమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

# లైసెన్స్ సర్వేయర్ల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా రంగు శివ



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర లైసెన్స్ సర్వేయర్ల సంఘం నూతన కార్యవర్గం బుధవారం హైదరాబాద్‌లో కొలువుదీరింది. సభ్యులందరి ఏకాభిప్రాయంతో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా వరంగల్ జిల్లాకు చెందిన రంగు శివ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇదే క్రమంలో రాష్ట్ర సలహాదారుడిగా దుగ్గొండికి చెం దని చెలికాని రాజు, రాష్ట్ర జిల్లా సమన్వయకర్తగా గాదె అభినవ్‌ను ఎంపిక చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు నగర రమే ష్ ప్రకటించారు. శివ అంకితభావం, నిరంతర శ్రమను తగిన విధంగా గుర్తించి పూర్తి మద్దతుతో ఈ బాధ్యతలు అప్పగించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఎన్నిక అనంతరం నూతన కార్యనిర్వాహక అధ్యక్షుడు రంగు శివ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వర్తిస్తానని తెలిపారు. సమీప భవిష్యత్తులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర భూభారతి కార్యక్రమంలో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర అత్యంత కీలకమని ఆయన గుర్తు చేశారు. క్షేత్రస్తాయిలో పారదర్శకంగా సర్వేలు పూర్తి చేసి రైతుల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామని, దానికి తోడు సర్వేయర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని ఉద్ఘాటించారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు నగర రమేష్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు దేవునూరి రాజుతో పాటు రాష్ట్ర, జిల్లా సభ్యులందరికి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విస్తరించనున్న పెయిన్ మేనేజ్‌మెంట్ సేవలు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** కెఎంసి పిఎంఎస్‌ఎస్‌వై సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌లో పెయిన్ మేనేజ్‌మెంట్ సేవలు మరింత విస్తరించనున్నాయి. కేఎంసి ఎన్‌ఆర్ఐ అలుమ్ని సహకారంతో ప్రారంభమైన పెయిన్ మేనేజ్ మెంట్ క్లినిక్‌లో ఒక కీలక వైద్య విజయం నమోదయ్యింది. గత 10 సంవత్సరాలుగా ట్రైజెమినల్ న్యూరాల్జియాతో తీవ్రంగా బాధపడుతూ ఔషద చికిత్సకు స్పందించని ఒక రోగికి మొదటిసారిగా ట్రైజెమినల్ గ్యాంగ్లియన్ బ్లాక్ ప్రక్రియను డాక్టర్ చిలక మురళి, వారి నిపుణుల బృందం విజయవంతంగా నిర్వహించారు. ఈ ఆధునిక చికిత్స ద్వారా రోగికి గణనీయమైన ఉపశమనం లభించడం విశేషంగా నిలిచింది. దీర్ఘకాలిక నొప్పితో బాధపడుతున్న రోగులకు ఈ విధమైన చికిత్సలు ఎంతో ఉపయోగకరమని వైద్యులు పేర్కొన్నారు. కెఎంసి ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్య సుంకరనేని, ఎంజిఎంహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ చంద్ర రెడ్డి ప్రోత్సాహం, సహకారంతో స్థాపించబడిన ఈ పెయిన్ మేనేజ్‌మెంట్ క్లినిక్, అనస్థీషియాలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రజలకు దీర్ఘకాలిక నొప్పి నివారణలో కీలక సేవలు అందిస్తున్నది.

## యువత బెట్టింగ్ యాప్‌ల జోలికి వెళ్లొద్దు

**ప్రజాపక్షం/నెక్కొండః** యువత క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల మోసాలకు గురవుతూ తమ భవిష్యత్తును పణంగా పెడుతున్న నేపథ్యంలో నెక్కొండ ఎస్ఐ మహేందర్ ప్రజలకు ముఖ్యంగా యువతకు హెచ్చరిక జారీ చేశారు. క్రికెట్ బెట్టింగ్ జోలికి వెళ్లొద్దు..జీవితాలను నాశనం చేసుకోకండి, మిమ్మల్ని నమ్ముకుని ఒక కుటుంబం ఉంది..తస్మాత్ జాగ్రత్త అని ఆయన సూచించారు. ఇటీవలి కాలంలో ఆన్‌లైన్ బెట్టింగ్ యా ప్‌లు ఆకర్షణీయమైన ప్రకటనలతో యువతను ఆకట్టుకుంటూ, చివరకు అప్పుల బారిన పడే లా చేస్తున్నాయని ఎస్ఐ తెలిపారు. తక్షన లా భాల ఆశతో ఈ యాప్‌లలో డబ్బులు పెట్టడం వలన చాలా మంది తమ సంపాదనను కోల్పో యి, కుటుంబాల్లో ఆర్థిక, మానసిక ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అక్రమ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని, కష్టపడి సంపాదించిన డబ్బును జాగ్రత్తగా వినియోగించాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్క రూ బాధ్యతగా వ్యవహరించి, బెట్టింగ్ వంటి అ లవాట్లను నిరోధించేందుకు కలిసి పనిచేయాల్సి న అవసరం ఉందని ఎస్ఐ మహేందర్ తెలిపారు.

## దోమల నివారణ మందు పిచికారీ

**ప్రజాపక్షం/నెక్కొండ :** మండలంలోని అమీన్‌పేట (గుంటూరుపల్లె) గ్రామంలో దోమల నివారణకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామంలో పెరుగుతున్న దోమల సమస్యను దృష్టిలో ఉంచుకొని మంగళవారం దోమల మందు పిచికారి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రనధాన వీధులు, కాలనీలు, చెత్త నిల్వ ప్రాంతాల్లో విస్రృతంగా పిచికారీ చేయడంలో ప్రజలు ఉపశమనం పొందారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం పరిశుభ్రత చర్యలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలో పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలకు సూచించారు.

## అంగన్‌వాడీలో వంటల పోటీలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలం పనికర గ్రామంలో ప్రజాపాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఐసిడిఎస్ నర్సంపేట ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రంలో వంటల పోటీలు నిర్వహించారు. సూపర్‌వైజర్ నజ్మా పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి సిడిపిఓ మధురిమ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీగా నమోదైనప్పటి నుండి ఐదేళ్లలోపు పిల్లల వరకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం, ఆటపాటల ద్వారా విద్య అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కేంద్ర పరిధిలోని పిల్లలను అంగన్‌వాడీలకు తీసుకురావడంలో ఏఎస్ఎంఎస్‌సి కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు నజ్మా, అంగన్‌వాడీ టీచర్లు నల్లా భారతి, శిరీష, అరుణ, విజయలలిత, వీరమ్మ, రాధాబాయి, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి



**ప్రజాపక్షం/నర్సంపేట :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పదవ వార్డు కౌన్సిలర్ హన్మకొం డ శ్రీధర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 10 వార్డు సభ పోచమ్మ ఆలయం దగ్గర ఏర్పా టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు, వార్డు అభివృద్ధి, నేరుగా ప్రజల వద్దకు చేర్చేందుకు, అదే విధంగా ప్రజా సమస్యలు నేరుగా అధికారులకు తెలుపుటకు సమస్యల పరిష్కారానికి ఈ వార్డు సభ ఉపయోగపడుతుందన్నారు. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టడం ద్వారా ప్రజలు అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతారని అన్నారు. వార్డుల్లో నెలకొన్న డ్రైనేజ్ , మట్టి రోడ్ల, మంచినీటి సరఫరా, విద్యుత్ దీపాలు, పరిసరాల పరిశుభ్రత వంటి మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ కాటం భాస్కర్, డిఎల్‌పిఒ రాజీవ్ కుమార్, వార్డు ఆఫీసర్ మహమ్మద్ రహీం పాషా. సరిత వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కౌడిపల్లి మండలవ్యాప్తంగా గ్రామసభలు

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** కౌడిపల్లి మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద గురువారం స్థానిక సర్పంచ్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ అధ్యక్షతన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామసభకు డిఎల్‌పిఓ మండల స్పెషల్ ఆఫీసర్ సాయిబాబా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 99 రోజుల ప్రణాళిక గురించి గ్రామ ప్రజలు అధికారులతో చర్చించారు. ఆయా శాఖల సమన్వయంతో సాధించిన పురోగతిని సభకు వివరించారు. ఈ సందర్భంగా డి ఎల్ పి ఓ మండల స్పెషల్ ఆఫీసర్ సాయిబాబా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల లబ్ధిదారులతో చర్చించడం జరిగిందని వారి నుండి ఫీడ్‌బ్యాక్ తీసుకొని ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరుగుతుందన్నారు గ్రామ పంచాయతీలకు నూతనంగా నిధులను విడుదల చేయడం జరిగిందన్నారు వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా అధికారులతో చర్చించి ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి ఇంటి నుండి సేకరించిన చెత్తతో ఎరువులను తయారుచే ప్రణాళిక చేపట్టడం జరిగింది అన్నారు గ్రామాల్లో ఎలాంటి



సమస్య వచ్చిన సర్పంచ్ కి పంచాయతీ కార్యదర్శి సమాచారం అందించాలన్నారు. సమస్య విన్న వెంటనే సంబంధిత అధికారులు ఆ ఇంటిని విజిట్ చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామ సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్, కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందన్నారు. అందులో భాగంగారోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా గ్రామంలో కావలసిన మౌలిక వసతులకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు చెప్పారు. గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదుల పెట్టే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అందులో ఎలాంటి సమస్యలు ఉన్న కాగితంపై రాసి వేస్తే సమస్యను వెంటనే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో వీధి దీపాల ఏర్పాటు, మురికి కాలువల శుభ్రత నీటి ఎద్దడి లేకుండా నూతనంగా బోర్లు వేయించడం జరిగిందన్నారు. మాహిళా సమైక్య భవనం అంగన్వాడి భవనం , పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే లింగంపల్లి, చేరి తండా, మనం తాయిపల్లి తండా, వెలుమా కన్నా, కొట్టాల తిమ్మాపూర్, గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచులు పంచాయితీ సెక్రటరీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్వేతా మల్లికార్జున్ గౌడ్, వార్డు సభ్యులు, విద్యుత్ ఏఈ సాయికుమార్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, కారోబార్ ఎల్లం, అంగన్వాడీ టీచర్లు మహిళా సమైక్య అధ్యక్షురాలు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రముఖులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనృసింహ స్వామి శకటోత్సవం



**ప్రజాపక్షం/బెజ్జంకిః** బెజ్జంకి శ్రీ లక్ష్మీనృసింహ స్వామి (జాతర) బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ప్రధాన ఘట్టమైన శకటోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా ఎడ్ల బండ్లు,వాహనాలల్లో భక్తులు గోవిందా నామస్మరణాలతో ఆలయం గుట్ట చుట్టు ప్రదక్షిణలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని మరింత అధ్యాత్మికంగా మార్చారు. జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డుకు దరఖాసుల స్వీకరణ

తహసీల్దార్ సతీష్ కుమార్



**ప్రజాపక్షం/పాపన్నపేట :** నూతన రేషన్ కార్డు కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ సతీష్ కుమార్ సూచించారు. గురువారం పాపన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయ పాంగణంలో గ్రామసభ నిర్వహించారు. వివిధ శాఖాధికారులు ప్రగతి నివేదికను చదివి గ్రామ ప్రజలకు వివరించారు. గ్రామాభివృద్ధికి ప్రజలు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో డీఎల్పివో సురేష్ బాబు, వైద్యాధికారి అన్వర్, ఆర్అండ్ బి ఏఈ రవి, కార్యదర్శి నయీమ్, సర్పంచ్ పావని నరేందర్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న



**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** ఇళ్లు లేని ప్రతి పేదవారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిమ్మ ఇళ్లు కట్టుకొనుటకు ఆర్థిక సహాయం ఆందిస్తుందని ఇలాంటి పథకాలను ప్రతి పేదవారు వినియోగించుకుని లబ్ధిపొందాలని హుస్నాబాద్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ 15 వార్డు కౌన్సిలర్ ఆకుల రజితవెంకన్న వార్డు ప్రజలకు సూచించారు. గురువారం పట్టణంలోని 15 వార్డులో ప్రజాపాలన ప్రగతిప్రణాళిక సభను నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ గీతాలాప ఆనంతరం రజిత మాట్లాడుతూ 15 వార్డులో ఇప్పటికి 26 ఇళ్ల ఇచ్చామని అన్నారు. ఆరుగురు సభ్యులు 12 లక్షల రూపాయల లబ్ధి పొందినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధికారం చేపట్టిన తరువాత మహిళ సంఘాలకు వడ్డీలేని రుణాలు పంపిని , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్‌పై సబ్సిడి, కొత్తవారికి , తల్లిదండ్రుల నుండి విడిపోయిన దంపతులకు రేషన్‌కార్డు పంపిని, సన్న బియ్యం, లాంటి ఆనేక పథకాలను ప్రభుత్వం ప్రవేశపెడుతుందని తెలిపారు. ఇందిమ్మ ఇళ్ల కేటాయింపులు నిరంత ప్రక్రీయెప్పుడు కొనసాగుతుందని తెలిపారు. ఇళ్లు లేని వారు రాని, పింఛన్లురానివారు. దరఖాస్తులు చేసుకొవాలని సూచించారు. ఆలాగే మన వార్డులో పరిశుభ్రత పాటిస్తు తడి చెత్త పొడిచెత్త వేరు చేస్తు మున్సిపల్ బండికి ఇవ్వాలని , వార్డు లో ఏలాంటి వ్యాధుల రాకుండ ఇళ్లలో నీటి నిల్వలు లేకుండ చెత్తచెదారంను ఇష్టం వచ్చినట్లు వేయకుండ చూడలని కొరారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌సహకారంతో మన వార్డులో ప్రతి ఒక్కరు లబ్ధిపొంది ఆర్థికంగా ఎదగాలని కొరారు. ఆలాగే పట్టణంలోని ఆన్ని వార్డుల్లో ప్రజాపాలన కార్యక్రమాలను చేపట్టి ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజలకు మేరుగైన పాలన ఆందిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం పిపి ఆకుల వెంకన్న వార్డు ఆఫీసర్ రాజమౌళి, ఆర్ పి సరిత, ఆశవర్కర్ ఆనిత, లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం

మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్

**ప్రజాపక్షం/అల్లాదుర్గంః** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా మండల లోని ఆయా గ్రామపంచాయతీల్లో గురువారం అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. మండల పరిధిలోని చిల్వర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యచరణపై ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి పేదవాడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామసభలో అర్హులైన



లబ్ధిదారులను గుర్తించి సక్రమంగా తీర్మానాలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, సర్పంచ్ శశిధర్ రెడ్డి ఆయా గ్రామ పంచాయతీల్లో సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

హుస్నాబాద్ ఏసీపీ సదానందం

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** గ్రామాల్లో దొంగతనాలను నివారించేందుకు గ్రామస్తులు ఆందరి సహకారంతో గ్రామంలో సిసి కెమోరాలను ఏర్పాటు చేసుకోవాలని హుస్నాబాద్ ఏసిపి సదానందం ప్రజలకు సూచించారు. గురువారం హుస్నాబాద్ మండల పరిదిలోని గాంధీనగర్‌లో గ్రామసభ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు పేరుగుతన్న సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నారని ముఖ్యంగా రైతులు తమ పనుల నిమిత్తం వ్యవసాయ పనుల కోసం వెళ్లుతున్న క్రమంలో గుర్తు తెలియని వారు తాళాలు వేసిన ఇళ్లను గుర్తించి దొంగతనాలకు పాల్పడుతున్నారని ఆందువల్ల ప్రజలు ప్రతి గ్రామంలో ప్రతి కూడళ్ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే ఒక్క కెమెరా వంద మంది పోలీసులతో సమానంగా పని చేస్తూ మనకు సమాచారం అందిస్తుదని ఆన్నారు. నేటి యువత పంజాయి గుట్కాలాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. గ్రామంలో ఏదైనా ఆపద సమయంలో 100కు ఫోను చేస్తే వెంటనే షీ టీం వస్తుందని తెలిపారు. ఈ కార్యాక్రమంలో ఎస్ ఐ లక్ష్మారెడ్డి, సర్పంచు సంపత్, వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

సర్పంచ్ ముక్కీస కవిత రత్నాకర్ రెడ్డి

**ప్రజాపక్షం/బెజ్జంకిః** ప్రభుత్వం అందిస్తున సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరచు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ముక్కీస కవిత రత్నాకర్ రెడ్డి తెలిపారు.ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భగంగా గురువారం మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు.ఈ సంధర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై వివిధ శాఖల అధికారులు గ్రామస్తులకు అవగాహన కల్పించారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అనుష,ప సర్పంచ్ హరీష్,పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఎండీ సదుద్దీన్,అంగన్వాడీ టీచర్ వెంకటలక్ష్మి ,ఏఎన్ఎం వినోద,సిఏలు,వివోలు,వివిధ శాఖల అధికారులు,గ్రామస్తులు తదితరులు పాల్గొనారు.

## సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

**ప్రజాపక్షం/కొండాపూర్ :** కొండాపూర్ మండలం లోని గొల్లపల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గడీల శ్రీనివాస్ గౌడ్ సంఘం నాయకులు పెద్దలు ,యువకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గడీల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బహుజన రాజ్యాధికార పోరాట యోదుడు ,నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఆయన ఆశయలకు అనుగుణంగా ఆయన సూర్తితో అందరం ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామం గౌడ్ సంఘం అద్యక్షులు అనంతయ్య ,ఉపాద్యాక్షులు రామకృష్ణ గౌడ్, తోపాటు బాలాగౌడ్, దుర్గాగౌడ్, శ్రీనివాస్ గౌడ్ ,ప్రభులింగం గౌడ్, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రామ్మోహన్ గౌడ్‌కు సన్మానం

**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమితులైన వర్గంటి రామ్మోహన్ గౌడ్‌ని తన నివాసంలో మెదక్ జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్ యాదవ్ స్థానిక బిజెపి నాయకులతో వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైనందుకు సంతోషం వ్యక్తం చేస్తూ శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శ్రీహరి గౌడ్, యాదగిరి, సాయిబాబా గౌడ్, మల్లికార్జున్, డాక్టర్ నరేందర్, కాంత్ యాదవ్, నవీన్, మనోరబాద్ మండల బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 35వ జాతీయ స్థాయి సబ్ జూనియర్ క్రీడా పోటీలకు ఎంపిక

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని ఎల్లరాయిని తొర్రూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని పసులాది నవ్య జాతీయ స్థాయి సబ్ జూనియర్ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీఈటీ కె శ్రీనివాస్ తెలిపారు.ఈ నెల 3 నుండి 6వ తేదీ వరకు మహారాష్ట్రలోని పూణేలో జరుగుతున్న 35వ జాతీయ స్థాయి సబ్ జూనియర్ క్రీడా పోటీలకు తెలంగాణ కబడ్డి జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థిని గ్రామ సర్పంచ్ పసులాది యాకస్వామి, ఉప సర్పంచ్ కిరణ్, పాఠశాల హెచ్ఎం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## ప్రారంభమైన హనుమాన్ మండల దీక్షలు

**ప్రజాపక్షం/మంగపేట:**మంగపేట మండలం కమలాపురం గ్రామంలోని భక్త హనుమాన్ దేవాలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. చిన్న హనుమాన్ జయంతిని పురస్కరించుకుని భక్తులు 41 రోజుల పాటు అత్యంత కఠినమైన నియమాలతో కొనసాగించే మండల దీక్షలను (హనుమాన్ మాలధార) గురువారం భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు.

**శాస్త్రోక్తంగా మాలధార**

ఆలయ అర్చకులు ఈశ్వర్ ఆనంద్ శర్మ ఆధ్వర్యంలో ఈ దీక్షా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, భక్తులకు మాలధారణ చేయించారు. ఈ సందర్భంగా భక్తుల జై హనుమాన్ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది.

## సమస్యల పరిష్కారానికే గ్రామసభ



ప్రజాపక్షం/రేగోడ్‌: మండల కేంద్రంలో జగిర్యాలో గురువారం ఎంపీడీవో సీతారామమ్మ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించ డానికే గ్రామసభ ఏర్పాటు చేశారు అన్ని అన్నారు.గ్రామసభ నిర్వహించగా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సర్పంచ్ ర్యాకల వీరమని వివరించారు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని ర్యాకల వీరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చంద్రకాంత్ నాయకులు మాజీ సర్పచ్ నర్సింలు బస్వరాజు రమేష్ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## అధికారులను నిలదీసిన గ్రామస్తులు

ప్రజాపక్షం/రామాయంపేట : గ్రామాలలో పారిశుధ్య పనులు అస్తవ్యస్తంగా తయారయ్యాయని, అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రామాయంపేట మండలం లక్ష్మ పూర్ గ్రామస్థులు అధికారులను నిలదీశారు. సభ ప్రారంభం కాగానే పారిశుధ్య పనుల అంశం పై చర్చ మొదలైంది. గ్రామంలోని వీధులు మురుగునీటితో నిండిపోయాయని, చెత్తచెదా రం కుప్పలుగా పేరుకుపోయినా ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. దీంతో సీజనల్ వ్యా ధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. అధికారులు స్పందిస్తూ సిబ్బంది కొరత ఉందని, త్వ రలోనే స్పెషల్ డ్రైవ్ పెట్టి పారిశుధ్య సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ నవీన్‌గౌడ్, ఉపసర్పంచ్, వార్డు స భ్యులు, గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/మెదక్ : మెదక్ జిల్లా మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్‌గా దుబాసి సంజీవ్, వైస్ చైర్మన్ గా గరుగుల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని దళిత ప్రజా సంఘాల నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏప్రిల్ నెలలో జరుగు బాబు జగ్జీవన్ రావు, మహాత్మా జ్యోతిబాపూలే, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా కమిటీని నియమించారు. కమిటీ చైర్మన్ గా సంజీవ్, వైస్ చైర్మన్ గా గరుగుల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా ఆకుల పెంటయ్య, కార్యదర్శి కడారి నాగరాజ్, ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో గౌరవ సలహాదారులుగా పాతూరి రాజు, కల్లూరి సంజీవ్, హుస్సేన్, మురళి, దండోల్ల సామెల్, బొమ్మల మైసయ్య, శ్యామల అశోక్, రామచంద్రం, మాసాయిపేట మల్లేశం, గౌతమ్, రవి లు ఉన్నారు. అనంతరం మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారి విజయలక్ష్మి ని కలిసి మహనీయుల జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో పలు దళిత ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వడ్డీ వ్యాపారి రైతును ఎలాంటి ఇబ్బంది పెట్టొద్దు

### సిపిఐ నేత కుమారస్వామికి మొర

ప్రజాపక్షం / నల్లబెల్లి : బతుకు దెరువుకు ఆయుర్వేదిక్ మెడికల్ స్టోర్ పెట్టుకోవడం కోసం చేసిన అప్పుకు వడ్డీలు చెల్లించక ఇబ్బందులు పడుతున్నట్లు బాధిత రైతు వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని లెంకాలపల్లి గ్రామానికి చెందిన కొనుకటి రమేష్ సిపిఐ నాయకుడు చింతకింది కుమారస్వామిని కలిసి మొరపెట్టుకున్నారు . గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ కొనుకటి రమేష్ గతంలో బిజెపి పార్టీలో పని చేసి తోటి నాయకుని బంధువైన ఖానపూరం మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన గుజ్జ సుజాత వద్ద 10 లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నారు . బ్యాంకుల చుట్టు ఎంత తిరిగిన సిబిల్ లేదంటు బ్యాంకు అధికారులు చెప్పడంతో తప్పని పరిస్థితిలో తన భూమిని మార్టగేజ్ చేసి నెలనెల వడ్డీ చెల్లించినట్లు చెప్పారు . అప్పు ఇవ్వలంటే తన భూమిని తన పేరు మీద మార్టగేజ్ చేయ్యాలని చెప్పడంతో 2024లో నల్లబెల్లి తహసిల్దార్ కార్యాలయంలో మార్టగేజ్ చేసినట్లు సిపిఐ నాయకులు చెప్పారు . ప్రతి నెల 30 వేల చొప్పున వడ్డీ చెల్లిస్తున్న క్రమంలో ఇంకా మీరు 20 లక్షల రూపాయలు బకాయి ఉన్నారు ప్రతి నెల లక్ష 20 వేల రూపాయలు చెల్లించాలని చెప్పడంతో బాధిత రైతు సిపిఐ పార్టీతో పాటు దళిత హక్కుల నాయకుడు పరికి కోర్నెల్ ఆశ్రయించినట్లు చెప్పారు. వడ్డీ వ్యాపారీ లేడి డాన్ సూజాత రైతును ఏలాంటి ఇబ్బందులకు గురి చేసినా చట్ట పరంగా వెళ్ళుతామని చెప్పారు .

# గ్యాస్ కొరతతో ప్రజల ఇబ్బందులు



పజాపక్షం/ హత్నూర : హత్నూర మండలం బోర్పట్ల గ్రామంలో గత 20 రోజులుగా భారత్ గ్యాసు రాకపోవ డంతో వినియోగదారులు తీవ్ర ఆందోళనకు గురవవుతున్నారు. గురువారం బోర్పట్ల గ్రామంలో గ్యాసు సిలిండర్లను లైన్లో పెట్టుకుని మహిళలు గ్యాస్ కోసం పడి గాపులు కాస్తున్నారు. బుకింగ్ చేసుకున్న కూడా సప్లయి చేయడంలో గ్యాసు ఏజెన్సీ వారు ఇవ్వడం లేదంటూ ప్రజలు లబోదిబో మంటున్నారు. గురువారం ఉదయం గ్యాసు వచ్చినప్పటికి బుకింగ్ చేసిన వారికి చాలా మందికి ఇవ్వక పోవడంతో గ్యాసు వినియోగదారులకు గ్యాస్ తిప్పలు తప్పడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. బుకింగ్ చేసుకున్న కూడా గ్యాస్ ఇవ్వకుండా బ్లాకులో విక్రయిస్తున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఇలాగే కొనసాగితే ముందు ముందు ప్రజలకు గ్యాస్ తిప్పలు తప్పవని కోరారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్యాసు బ్లాక్‌లో విక్రయించ కుండా తగు చర్యలు తీసుకొని వినియోగదారులకు న్యాయం చేయాలని కోరుతున్నా రు.

# మక్కల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయాలి



ప్రజాపక్షం/ వరంగల్ : ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో మొక్కజొన్న రైతులను దోచుకుంటున్న దళారులని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేసి, రైతులకు మద్దతు ధర అందించాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వస్కుల మట్టయ్య పెద్దారపు రమేష్‌లు డిమాండ్‌చేశారు. అకిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) సమావేశంలో వరంగల్ పట్టణంలో ఓంకార్ భవన్‌లో గురువారం నిర్వహించారు. ఏప్రిల్ 7న జిల్లా కేంద్రాల్లో ఆందోళనలు, ఈనెల 9న వరంగల్, 15న ఖమ్మం మార్కెట్ల సందర్శనమే, 12, 13, 14 తేదీల్లో వరంగల్‌లో రైతు జాతీయ మహాసభలు నిర్వహించడం జరుగుతుందని వాటికి సంబంధించిన ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతాంగం ఆరుగాలం కష్టించి పండించిన మొక్కజొన్నలను అమ్ముకోవడానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో దళారులు వ్యాపారులు మద్దతు ధర కంటే క్వింటాకు 800 రూపాయల వరకు తగ్గించి కొనుగోలు చేస్తూ దోచుకుంటున్నారని, దీంతో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మార్క్ఫెడ్, నాఫెడ్ సివిల్ సప్లై లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను రంగంలోకి దించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర అమలయ్యేలా చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలన్నారు. మొక్కజొన్న పండించే ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలు పెట్టాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి, కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య, రాష్ట్ర నాయకులు కుసుంబా బాబురావు, తుకారాం నాయక్, మహమ్మద్ ఇస్మాయిల్, కుర్ర రవీందర్ గౌడ్, సింగతి మల్లికార్జున్, కర్ర రాజిరెడ్డి, మారం నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

ప్రజాపక్షం/మెదక్ : మెదక్ పట్టణం శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ (విజయోత్సవ) జయంతి వేడుకలు గురువారం వైభవంగా జరిగాయి. ఆలయ వంశానుగత ధర్మకర్త కాకులవరం మధుసూదనాచారి ఆధ్వర్యంలో ఉదయం నుంచి 108 లీటర్ల ఆవుపాలతో పంచముఖ హనుమాన్ విగ్రహానికి వితరణ గావించారు. 108 పర్యాయాలు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ చేశారు. మెదక్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వంశానుగత ధర్మకర్త కాకులవరం మధుసూదనాచారి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేసి సత్కరించారు. వెంట మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధికా భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్లు దొంతి లక్ష్మి, రాజశేఖర్, శివ రామకృష్ణ, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, మాజీ డైరెక్టర్ రాగి చక్రపాణి, నాయకులు మ్యాడం బాలకృష్ణ, బొజ్జ పవన్ తో పాటు బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ దర్శించుకున్నారు.

## హనుమాన్ జయంతి

ప్రజాపక్షం/అల్లాదుర్గం: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి భక్తులు పురవీధుల్లో కాషాయం జెండాలతో శోభాయాత్రలు నిర్వహించారు. అల్లాదుర్గం చేవెళ్ల బైరన్ దిబ్బ ముసలాపూర్ గడి పెద్దాపూర్ సిల్వర్ మాందాపూర్ ముప్పారం రాంపూర్ అప్పాజీపల్లి కాగితంపల్లి రెడ్డిపల్లి వెంకట్రావుపేట్ తదితర గ్రామాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## పారా క్వాట్ డైక్లోరైడ్ గడ్డి మందు విక్రయాలపై నిషేధం

### ఏఒ వసంతరావు

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ : ప్రాణాంతకమైన పారాక్వాట్ డైక్లోరైడ్ గడ్డి మందు విక్రయాలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ నిషేధం విధించినట్లు మండల వ్యవసాయాధికారి వసంతరావు పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం జగదేవ్‌పూర్‌లోని పెస్టిసైడ్ దుకాణాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో 110 లీటర్ల నిషేధిత గడ్డి మందు ఉన్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. ఈ మందుపై 60 రోజుల పాటు అమ్మకం నిలుపుదల విధించినట్లు వివరించారు. రైతులు తమ పొలాలలో నిషేధిత గడ్డి మందును వినియోగించకూడదని సూచించారు. అనుమతించబడిన గడ్డి మందు మాత్రమే ఉపయోగించాలని అన్నారు.

## నేటి నుండి బేతాళ స్వామి జాతర ఉత్సవాలు



ప్రజాపక్షం/అల్లాదుర్గం: బేతాళ స్వామి అంటే భూత ప్రేతాత్మలకు అధిపతి అని పలు కథలలో విన్నాము వ్యాధులు ప్రబలకుండా బేతాళ స్వామి కాపాడుతాడని భక్తుల నమ్మకం ఇక్కడ భక్తులు ప్రతి కుటుంబంలో బేతయ్య బేతమ్మ అని వారి కుటుంబంలో పేర్లు పెట్టుకోవడం భక్తుల నమ్మకం అలాంటి బేతాళ స్వామి ఆలయం ఉండడం చాలా అరుదు ఈ ఆలయం పూర్తి రాతి స్తంభాలతో నిర్మించారు. ఈ ఆలయం కు ఎలాంటి తలుపులు ఉండకపోవడం విశేషం ఈ మధ్యకాలంలో దొంగతనాలు జరుగుతుండడంతో ఆలయం చుట్టూ ఇనుప జాలి ఏర్పాటు చేశారు. ఈ ఆలయం పశ్చిమ చాళుక్యుల రాజుల కాలం అనగా 11వ శతాబ్దంలో నిర్మించారని గ్రామ పెద్దలు చెప్తున్నారు. ఇక్కడ ప్రతి సంవత్సరం భారీ పెద్ద జాతర జరుగుతుంది. మెదక్ జిల్లాలో ఏడుపాయల జాతర తరువాత రెండో అతిపెద్ద జాతరగా పేరుంది వేలాది గా భక్తులు ఈ జాతరకు పక్క రాష్ట్రాలతో పాటు కర్ణాటక మహారాష్ట్ర ఆంధ్ర తెలంగాణ భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారు వారి వారి మొక్కులు చెల్లించుకుంటారు. అల్లాదుర్గం బేతాళ స్వామి జాతర ఉత్సవాలు వారం రోజులపాటు జరుగుతాయి.

## గ్రామాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తా

### సర్పంచ్ బైర మానస రాజేందర్



ప్రజాపక్షం/బెజ్జంకి: గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలని సర్పంచ్ బైర మానస రాజేందర్ అన్నారు.ప్రజా పాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యచరణ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని దాచారం గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.గ్రామంలో ప్రాథమిక అవసరాలను గుర్తించి వాటిని పరిష్కరించడమే ఈ ప్రణాళిక లక్ష్యమని తెలిపారు.ముఖ్యంగా ప్రధాన రోడ్లు,త్రాగునీరు,విద్యుత్,పారిశుధ్య,ఆరోగ్య సేవలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వివరించారు.అదే విధంగా గ్రామస్తుల అభిప్రాయాలను తీసుకొని అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను అమలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ రాజ్ కుమార్,ఉప సర్పంచ్ దీటి బాల్ నర్సు,పంచాయితీ కార్యదర్శి సురేష్,వార్డు సభ్యులు,వివిధ శాఖ అధికారులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.